

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 2 మే 2025 — 8 పేజీలు

బ్రహ్మంగారి గురుపూజ ఆరాధన మహోత్సవం

- కలెక్టర్‌కు ఆహ్వానం పలికిన ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో ఈనెల నాలుగో తేదీన నుండి పదో తేదీ వరకు బ్రహ్మంగారి ఆరాధన గురుపూజ మహోత్సవము వైభవంగా నిర్వహించారు బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవము ఉద్దేశించి ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి, శ్రీధర్ ప్రత్యేక ఆహ్వానం అందజేసి ఆరాధన ఉత్సవముల గోడపత్రాల ఆయన చేతుల మీదుగా విడుదలను వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ పిట్ పర్సన్, శంకర్ బాలాజీ ప్రత్యేకంగా ఆహ్వానించారు.

పదవీ విరమణ తర్వాత కొత్త జీవితం

- జిల్లా సంయుక్త కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ఏ ఉద్యోగి కైనా పదవీ విరమణ తర్వాత కొత్త జీవితం ప్రారంభమవుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా పనిచేసి గురువారం పదవీ విరమణ పొందిన గడపాల రవి పదవి విరమణ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా పదవి విరమణ తప్పనిసరి అని, పదవి విరమణ తర్వాత నూతన జీవితం ప్రారంభమవుతుందన్నారు. డిఆర్ఓ మధుసూదన రావు మాట్లాడుతూ రవి జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి తాసిల్దార్ స్థాయి వరకు 42 ఏళ్ల రెవెన్యూ శాఖలో సేవలందించారన్నారు. ఈ సమావేశంలో మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కౌమార బాలికల సాధికారత లక్ష్యం

విశాలాంధ్ర-రాయచోటి: కౌమార బాలికల సాధికారత లక్ష్యంగా, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించబడిన కిషోరీ వికాసపై గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గురువారం సాయంత్రం తన ఛాంబర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌమార బాలికల సాధికారత లక్ష్యంగా వేసవి సెలవులలో ఈ నెల 02 నుండి జూన్ 10వ తేదీ వరకు వివిధ శిక్షణ కార్యక్రమాలను కౌమార బాలికలకు అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. దీనిలో భాగంగా కౌమార బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతు పరిశుభ్రత, పౌష్టికాహారం, మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం, ఆత్మరక్షణ, యోగా, జీవనోపాధి అవకాశాలు, సైబర్, ఆన్లైన్ భద్రత, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలను కౌమార బాలికలు అందరూ వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి, ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్ట్

విశాలాంధ్ర-రాయచోటి: దొంగతనాలకు పాల్పడుతున్న ఆరు మంది దొంగల ముఠా అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 61గ్రాములు వెండితో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ వెంకట చలపతి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాటాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి రూరల్ పరిధిలోని యండపల్లి గ్రామం పెద్ద రామిరెడ్డిగారిపల్లిలో విశ్రాంత ప్రిన్సిపల్ బసిరెడ్డి ఇంటిలో ఏప్రిల్ 16వ తేదిన దొంగతనానికి పాల్పడిన దొంగలను అరెస్ట్ చేసి వారిదగ్గర నుండి సుమారు 61 గ్రాములు వెండితో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఎస్పి విద్యాసాగర్ నాయుడు, ఇతీఐఎస్ ఆదేశాలు, సమాచారం మేరకు యస్ఐ జహీర్,

అరటి రైతులను ఆదుకుంటాం

- రూ.20వేల చొప్పున పరిహారం చెల్లించేందుకు జగన్ సుముఖత
- 630 మంది రైతులు అర్హులుగా గుర్తింపు
- రూ.1.30కోట్లు డిడి రూపంలో అందజేస్తాం
- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో ఈదురుగాలుల వల్ల దెబ్బతిన్న అరటి రైతులను ఆదుకుంటామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పష్టంచేశారు. హెక్టారుకు రూ.20వేల చొప్పున వైసిపి తరుపున పరిహారం ఇచ్చేందుకు మాజీ సీఎం సుముఖత వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం 630 మంది రైతులు దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. వీరందరికీ రూ.1.30 కోట్లు డిడి రూపంలో అందజేస్తామని

మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం

- ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి.సురేష్ కుమార్

విశాలాంధ్ర-మదనపల్లె: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసనగా, నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై, కనీస వేతనం 35వేలు అమలుకై కార్మిక దినోత్సవం మేడే పోరాట స్ఫూర్తితో పోరాడుదామని, శ్రమజీవుల ఐక్యతతో సమస్యలను అదిగమిద్దామని మదనపల్లిలో స్థానిక ఉన్నటువంటి సమస్యలపైన

ప్రజాఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

- ఎమ్మెల్యే నల్లారి

విశాలాంధ్ర-మదనపల్లె: పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పలు అనారోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్న బాధితులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును గుర్రంకొండ చెందిన సత్తార్ సాహెబ్ కుటుంబ సభ్యులకు 133300 రూపాయల చెక్కును అందజేశారు.

కార్మికుల ప్రాణాలు సైతం అర్పించి సాధించుకున్న హక్కుల దినమే మేడే

- ఆ హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారు
- కార్మికునికి కొత్త నిర్వచనాలు ఇస్తున్న ప్రభుత్వాలు
- పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు

విశాలాంధ్ర-రాజంపేట: కార్మికులకు హక్కులను సాధించడం కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి ఆ రక్తంతో తయారైన జెండానే ఎర్రజెండా అని అటువంటి హక్కులను సాధించుకున్న దినమే మేడేగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులు గుర్తు చేసుకోవడానికి మేడే నాడు ఎర్రజెండాలు ఎగరేసి నాడు చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకుంటున్నారని గురువారం రాజంపేట భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో జీఎంసి క్లబ్‌లో జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. బహిరంగ సభను ఉద్దేశించి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకం కండి అంటూ నినదించి పండుగ చేసుకునే సెలవు దినం. కార్మికుల విజయానికి ప్రతీకగా ఎర్రజెండా ఎగరవేసుకుంటారు.

ఎలక్ట్రికల్ ఇండియా మ్యాగజిన్‌లో ప్రచురించబడిన మిట్స్ పరిశోధన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, మదనపల్లి కళాశాల నందు బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎస్.మొహమ్మద్ బాషా ఎలక్ట్రిక్ వాహనాలు యొక్క బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే అంశంపై పరిశోధనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎలక్ట్రికల్ ఇండియా మ్యాగజిన్ లో ప్రచురించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలియజేశారు.

అరటి రైతులను ఆదుకుంటాం

ఆయన వెల్లడించారు. ఈ పరిహారానికి సంబంధించిన త్వరలోనే ఆయా గ్రామాల వైసిపి నాయకుల ఆధ్వర్యంలో రైతులందరికీ డీడీలు అందేలా కృషి చేస్తామన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి 22వ తేదీన లింగాల మండలంలో ఈదురుగాలుల దాటికి వందలాది ఎకరాల్లో అరటిపంట దెబ్బతినిందన్నారు. అదే నెల 24వ తేదీన వైసిపి అధినేత జగన్ దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించారన్నారు. అదే రోజు తన శక్తి మేరకు అరటి రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని రైతులకు హామీనిచ్చారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. పులివెందు లలో 30కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాన్ని విని యోగంలోకి తీసుకురావడం, మెడికల్ కాలేజ్ నిర్మించి 50సీట్లు మంజూరు అయ్యేలా వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తే వచ్చిన సీట్లను వద్దని రాసి పంపించిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిదని ఎద్దేవాచేశారు. 6సార్లు పులివెందుల నుంచి ఎమ్మెల్యేగా, కడప నుంచి నాలుగుసార్లు ఎంపీగా, రెండుసార్లు సీఎంగా గెలిచి పులివెందులను అభివృద్ధి చేస్తే ఇప్పుడు మెడికల్ కాలేజీకి ఆయన పేరును తీసివేసి కూటమి ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతుందన్నారు. మెడికల్ కాలేజీ మెయిన్ గేట్ కు ఉన్న వైఎస్ఆర్ పేరు తొలగిస్తారేమో కానీ ఈ ప్రాంత ప్రజల్లో ఆయనకున్న స్థానాన్ని అయితే చెరిపి వేయలేరన్నారు. చెయ్యని పనులు చేసినట్లు చెప్పుకుంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అవినాష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏ పని ఎవరు చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. గండి క్షేత్రంలో 26 కోట్లతో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్న చిన్న చిన్న పనులు చేయలేక అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలో గంజాయి రవాణా విస్తృతంగా పెరిగిపోయిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం మద్యపానాన్ని కట్టడి చేస్తే ఈ ప్రభుత్వం వచ్చాక విచ్చలవిడిగా వీధికి ఒక మద్యం షాపును తెరిచిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, లింగాల మండలం వైసిపి నాయకులు పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్ట్

జిల్లా క్రైమ్ పార్టీ యస్ఐ రామకృష్ణారెడ్డి పోలిసు సిబ్బందితో కలిసి రాయచోటి గాలివీడు రోడ్డు మార్గంలో ఉన్న రింగ్ రోడ్డులో దొంగతనానికి పాల్పడిన అనంతపురం జిల్లాకు చెందిన బోయరాము, బొట్ట నారాయణ, ఎరుకుల రామకృష్ణ, బోయ సంజీవ కుమార్, ఎరుకుల రమేష్, నేసె సోమశేఖర్ అనే నిందుతులను అరెస్ట్ చేశామన్నారు.

మేడే వేడుకలు

విశాలాంధ్ర-రామసముద్రం: కార్మిక దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రమైన రామసముద్రంలో మేడే వేడుకలు ఏఐ కే ఎం ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్మిక దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించారు పురవీధులలో ర్యాలీగా వెళ్లి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదించారు ప్రభుత్వం కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఐఎఫ్ టి యు మండల కార్యదర్శి నాగప్ప డివిజన్ కార్యదర్శి నాగరాజు ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ప్రాణాలు సైతం అర్పించి సాధించుకున్న హక్కుల దినమే మేడే

రోజుకు ఎనిమిది గంటలు పాటు పనీ, ఇంకో 8గంటలు విశ్రాంతి, రోజులో మిగిలిన మరో 8గంటలు వినోదాలు విద్యకోసం కేటాయించాలనే డిమాండ్‌తో కార్మికులు ఉద్యమించి, సాధించుకున్న రోజే మే డే. అని అలా రక్తాన్ని చిందించి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు నాలుగు లేబర్ కోడలుగా తయారుచేసి కార్పొరేట్ వారికి దాసోహం పలుకుతున్నారని కార్మికుల భద్రత, పనిలేరు స్మృతి ప్రకారం రోజుకు 12గంటలదాకా పనిచేయించుకునే స్వేచ్ఛను, వెసులుబాటును పారిశ్రామికవేత్తలకు కల్పించారు. 2020నవంబర్లో కేంద్రం ప్రకటించిన రూల్స్‌లో చాలా స్పష్టంగా రోజుకు 9 గంటలు దాటవచ్చునీ, 12 గంటలదాకా వెళ్లవచ్చని పేర్కొన్నారని ఆయన అన్నారు. ఇందులో సర్కార్ వారి కొన్ని నిర్వచనాలు చదివితే కార్మికుల హక్కులు ఎంత అనిర్వచనీయమైన ఘోర్‌స్థితిలో ఉంటాయో తెలుస్తుంది. నెలకు 18 వేల రూపాయల జీతం సంపాదించేవాడు మాత్రమే కార్మికుడు అని కొత్త నిర్వచనం. అంతకుముందు రైల్వే స్టేషన్ నుండి పాత బస్టాండ్ వరకు కార్మిక ర్యాలీ నిర్వహించి బైపాస్ లో ఉన్న బోన్ నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీసీ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటియుసి పతాకాన్ని ఎగరవేశారు, సివిల్ సప్లయర్ హమాలి యూనియన్ వద్ద సిపిఐ ఏరియా కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవర జండాను ఎగరవేశారు, ఆటో యూనియన్ పాత బస్టాండ్ నందు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ కేక్ కట్ చేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఈ సికిందర్ ఏఐటియుసి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమాలలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు కాటంశెట్టి వెంకటయ్య, టైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు జలీల్ ఏఐటీయుసీ నాయకులు మహమ్మద్ హుస్సేన్, నరసింహా పాల్గొన్నారు.

ప్రజాఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

ఆయన మాట్లాడుతూ, వైద్య పరంగా ఆప దలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకో వాలని, ప్రజారోగ్య పరిరక్షణ కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, పార్టీలకు అతీ తంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని, అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం సహాయ నిధి కింద చంద్రబాబు అందించిన నిధులు కష్ట కాలంలో తమకు అందేలా కృషి చేసిన గుర్రంకొండ నల్లారి యువసేన బాబ్జాన్, మాజీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ జమీర్ ఖాన్, మాజీ జన్మభూమి కమిటీ సభ్యుడు పర్వాజ్ అహ్మద్, ఇర్షాద్, అహమద్, అక్రమ్ అక్మల్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం

మదనపల్లి పట్టణం అమాంతం హనుమంతుని తోకలాగా పెరుగుతున్న కార్మికుల సంఖ్యను పెంచకన్న పోవడంతో కార్మికులు ఈ యొక్క 139వ మేడే పురస్కరించుకొని గత ఉద్యమాలు నెమరు వేస్తూ కార్మికుల సంఖ్యను పెంచే ఉద్యమించాలని పిలుపునివ్వడం జరిగింది. 139వ మేడే సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం చలపతి రావు కాలనీలో జండా ఆవిష్కరణ చేసి ప్రదర్శనతో టౌన్ బ్యాంక్ సర్కిల్, చిత్తూర్ బస్టాండ్ సర్కిల్. నంది స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప. సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి మురళి. ఏ ఐ టి యు సి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్. మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమలప్ప. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ట్రెజరర్ దేవా ఉపాధ్యక్షురాలు ఇంద్రాణి. సంజీవ. మిఠాయి శ్రీనివాసులు. పృధ్విరాజ్. వంశీ. నరసింహులు. శ్రీనివాసులు. ఉమారాణి. శంకర్ ప్రసాద్. రాధా. శేఖర. నందు. తదితరులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రిమ్స్‌లోని సూపర్ స్పెషాలిటీలో పనిచేసేందుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-కడప: కడపలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి (రిమ్స్)లో పనిచేసేందుకు అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. అనస్థిషియా టెక్నిషియన్ 4, ఎమెర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ 6, ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్-2 తొమ్మిది పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేస్తామన్నారు. ఔట్‌సోర్సింగ్ పద్దతిన జూనియర్ అసిస్టెంట్ 2, డేటా ఎంట్రీ ఆపరేటర్ 2, ఎలక్ట్రీషియన్ 1, జనరల్ డ్యూటీ అటెండెంట్ 44, ప్లంబర్ ఒక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆయా పోస్టులకు సంబంధించి ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు హెచ్ టీటీపీఎస్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కడప.ఏపీ.జీఓవీ. ఏపీ.ఇన్ వెబ్‌సైట్‌ను పరిశీలించాలన్నారు.

స్వర్ణాంధ్ర లక్ష్యమే చంద్రబాబు ధ్యేయం

విశాలాంధ్ర - రాయచోటి: స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మల్లీ సర్పంచ్ సోమారపు నాగార్జున చారి పేర్కొన్నారు. వీరబల్లి మండలం మల్లి పంచాయతీలో గురువారం వితంతు పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున ఆచారి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ సీమల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ ఇండియా మ్యాగజిన్‌లో ప్రచురించబడిన మిట్స్ పరిశోధన

ఎలక్ట్రిక్ వాహనాలు ప్రపంచవ్యాప్తంగా వేగంగా ప్రాచుర్యం పొందుతున్న నేపథ్యంలో, వివిధ మ్యానుఫ్యాక్చరింగ్ సెల్స్‌తో కూడిన బ్యాటరీ ప్యాక్లను సమర్థవంతంగా నిర్వహించడం, పాతవైన లేదా వాడిన బ్యాటరీల్లో తేడా ఉన్న సెల్స్‌ను ఒకే బ్యాటరీ ప్యాక్‌లో కలిపితే, మొత్తం పనితీరు తగ్గిపోయే అవకాశం తో పాటు, విద్యుత్ వినియోగ సామర్థ్యం తగ్గి, భద్రతాపరమైన ప్రమాదాలు ఏర్పడవచ్చు. ఇలాంటి మిశ్రమ వయస్సు సెల్స్ ఛార్జింగ్ సామర్థ్యం, పొదయిన స్థాయిలో తేడాలు చూపుతూ, వోల్టేజ్, వేడి పంపిణీలో అసమతుల్యతను కలిగిస్తాయి. దీని వల్ల బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (%దీమీ%) పనితీరును సమర్థవంతంగా నియంత్రించడం కష్టమవుతుంది. కాల్మాన్ ఫిల్టర్లు, మెషీన్ లెర్నింగ్ మోడల్స్ వంటి ఆధునిక అల్గోరిథంలను రియల్‌టైమ్‌లో గల అసమతుల్యతను గుర్తించి సరిచేయడానికి ఉపయోగిస్తున్నారు. విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ ట్విన్స్, మాడ్యులర్ కంట్రోల్, అడాప్టివ్ బ్యాలెన్సింగ్ సర్క్యూట్లు వంటి టెక్నాలజీలు బ్యాటరీల జీవితకాలాన్ని పెంచే దిశగా ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని, విభిన్న వయస్సుల సెల్స్‌లో ఒకే రకమైన పనితీరును నిర్ధారించడం ద్వారా బ్యాటరీ జీవితం గణనీయంగా పెరిగి, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయన్నారు. ఈ వి వినియోగం పెరుగుతున్న తరుణంలో, తెలివైన బ్యాటరీ నిర్వహణ, బ్యాటరీను మించిన ప్రాముఖ్యతను సంతరించుకుంటోంది అని అన్నారు. పరిశోధనకు సహకరించిన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు మోహమ్మద్ భాషను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అభినందనలు తెలియజేసారు.

మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు, న్యాయవాది రెడ్డయ్య, లంబాడీ హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు శంకర్ నాయక్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాయచోటి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసనగా, నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై, కనీస వేతనం 35వేలు అమలుకై కార్మిక దినోత్సవం మేడే పోరాట స్ఫూర్తితో పోరాడుదామని, శ్రమజీవుల ఐక్యతతో అదిగమిద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. 139వ మేడే సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఏపీ

పేద విద్యార్థుల ఆశాజ్యోతి కేపివి సుబ్బయ్య

- అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: పేద విద్యార్థుల ఆశాజ్యోతి, విద్యా ప్రదాత గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు అరా కొర ఫీజులతో సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ధ్యేయంగా, శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కెపివి సుబ్బయ్య కృషి చేస్తున్నారని శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ కొనియాడారు. కెపివి సుబ్బయ్య జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన రాయచోటిలో ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి ఎంతో మంది పేద విద్యార్థిని విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, ఎన్నో కుటుంబాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించిన నిగర్వి నిరాడంబరుడు అయిన కరస్పాండెంట్ కెపివి సుబ్బయ్య, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తన పుట్టినరోజు సందర్భంగా రాయచోటి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలోని వృద్ధులకు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. శ్రీ సాయి విద్యాసంస్థలలో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు వస్త్రాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH

OFFICE OF THE PRINCIPAL /ADDL.DME, GOVERNMENT MEDICAL COLLEGE :: KADAPA

RECRUITMENT TO VARIOUS POSTS IN SUPER SPECIALITY HOSPITAL, KADAPA ON CONTRACT & OUTSOURCING BASIS

Notification No.01/SSH/ KDP/2025 dated 30.04.2025

Applications are invited from the eligible candidates for recruitment to various posts in the Super Speciality Hospital, Kadapa erstwhile YSR Kadapa District Contract & Outsourcing basis initially for a period of one year.

Application form and other details (Prospectus) are available in YSR Kadapa District website: **https://kadapa.ap.gov.in.** interested and eligible candidates are directed to download the application form from the above website and submit their filled in applications in O/o. the Principal/Addl.DME, Govt. Medical College, Kadapa from 10.05.2025 to 20.05.2025 between 10:30 AM to 5:00 PM (except public holidays).

Sd/- Principal/Addl.DMEGovt. Medical College, Kadapa

Sd/- District Collector & Magistrate YSR District, Kadapa.

బహుజన సమాజ్ పార్టీ నిరసనలకు తలొగ్గిన కేంద్రం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి కొంతకాలంగా జనగణనతోపాటు కుల గణన జరపాలని దేశవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది, బిఎస్పీ దేశవ్యాప్త నిరసనలకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం నిన్న క్యాబినెట్ మీటింగ్‌లో జనగణతో పాటు కులగలను చేస్తామని క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయం అని అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటి లో జరిగిన కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అబ్బవరం యుగంధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యువర్ కాన్సిరాం బీసీల సమస్యే ఈ దేశ సమస్యని, బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేసి 50 రోజులు పాటు పార్లమెంటు ముందు నిరవధిక ధర్నా నిర్వహించి దేశవ్యాప్తంగా బీసీలకు 27% రిజర్వేషన్లు కల్పించారని, అప్పటినుండి బహుజన సమాజ్ పార్టీ మాయావతి ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మెడలు వంచి ఈ రోజు జనగణనతో పాటు కులగనన సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి బుస పోగుల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి పెదవీటి నరసింహులు, రాయచోటి అసెంబ్లీ నాయకులు అబ్బవరం నాగేశ్వర్, మురళి, శ్రేణులు పాల్గొన్నారు.

కందుల గ్రూప్స్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల, కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల వారు సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు నిర్వహించిన కేజీసెట్ 2కే25 రెండు విడతల్లో పరీక్ష నిర్వహించగా రాయలసీమలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 2200మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు అయ్యారని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎన్ ప్రసాద్ తెలిపారు. రేపు, ఎల్లుండి కూడ పరీక్ష జరుగుతుందని,ఇంకా ఎవరైనా ఈ కేజీసెట్ 2కే 25 కి రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు ఉంటే, వారు స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా కూడ ఎగ్జామ్ కు రావచ్చునని సెట్ కన్వీనర్ ఆలగల హరి కృష్ణ తెలియజేస్తూ, విద్యార్థులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని అన్నారు. ఈ కేజీ సెట్ 2 కే 25 ఏపీ ఎంసెట్ తరహాలో ఉన్నత ప్రమాణాలతో నిర్వహించడం జరిగిందనీ, ఈ పరీక్ష రాయడం పట్ల విద్యార్థులకు త్వరలో జరగనున్న ఏ.పి.ఎంసెట్ పరీక్ష ప్రశ్నల సరళిపై మంచి అవగాహన కలుగుతుందని కేజీ సెట్2 కె 25 నిర్వాహకులు పేర్కొన్నారు. కేజిసెట్ 2కే 25 నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందనలనుతెలియజేశారు. విద్యార్థులు అధిక సంఖ్యలో కళాశాలను సందర్శించి ఎగ్జామ్ రాయడం పట్ల కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి హర్షాన్ని తెలియజేశారు, కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కెజీ సెట్ ద్వారా ప్రతి సంవత్సరం విజయం సాధించిన వారికి ఉచిత విద్య వసతి, ఇ ఏ పి సెట్ ద్వారా సాధించిన రాంక్ ఆధారంగా అభ్యర్థులకు స్కాలర్ షిప్స్ ఇ వ్వడం జరుగుతుందని వివరించారు మరియు వారి తల్లిదండ్రులకు, ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ట్రెజరర్ కందుల రాజేశ్వరమ్మ, వైస్ చైర్మెన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, మేనేజింగ్ డెరైక్టర్ డాక్టర్ కందుల చంద్రఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపల్ డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి. నాగేశ్వర ప్రసాద్ కే.ఎల్.ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యంవి రత్నమ్మ, ట్రెనింగ్ ఆండ్ ప్లెస్మెంట్ సెల్ విభాగ సీనియర్ ఆఫీసర్ ఆర్ నాగరాజు, కేజి సెట్ 2కే25 కన్వీనర్ అలగల హరికృష్ణ, డీన్ ఆఫ్ అడ్మిషన్స్ టి. కిషోర్ కుమార్ , కేజీసెట్-2కే 25, నిర్వాహక సిబ్బంది, వివిధ విభాగాదిపతులు, టెక్నికల్ స్టాఫ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

సిహెచ్‌ఒల సమస్యలు పరిష్కరించండి

- సమ్మెకు ఏఐటియుసి సంపూర్ణ మద్దతు - జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్

విశాలాంధ్ర-కడప రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలనిగత పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కోరుతూ సమ్మె చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ వారికి ఏఐటియుసి జిల్లా కమిటీ సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తున్నామని జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపి వీడియాతో మాట్లాడుతూ ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారిని పర్మినెంట్ చేయాలని ఈపీఎఫ్ పునరుద్ధరించాలని ఇన్సెంటివ్ పెండింగ్ మొత్తాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వము అధికారులు సిహెచ్‌ఒ లో సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేయడం తగదన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ గారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తక్షణం డ్యూటీ లేక పోవాలని బెదిరింపు చర్యలు చేపట్టడం సరైనది కాదన్నారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సమస్యలు పరిష్కరించకపోతే ఏఐటీయూసీ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు మరియమ్మ, నగర అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ నరసమ్మ, బి.శాంతమ్మ, నగర నాయకులు రాణి, నిర్మల, ప్రియదర్శిని, రమణమ్మ, రేణుక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం

- పొన్న శివయ్య ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారాల కోసం మేడే స్ఫూర్తితో పోరాటం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పొన్నా శివయ్య పిలుపునిచ్చారు. 139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆర్టీపీపీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8గంటల పని,8 గంటల విశ్రాంతి, 8గంటలు వ్యక్తిగత జీవితం కోసం 1886 పోరాడి సాధించుకున్న దినమే మేడే అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులు చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఇప్పటికే 44 చట్టాలను రద్దు చేసి 4 చట్టలుగా చేసి కార్మికుల హక్కులు, భద్రత,సంక్షేమం, గుర్తింపు కనుమరుగు అవుతున్నాయన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మేడే స్ఫూర్తితో పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఒప్పంద ప్రాతిపదిక పై పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో దాదాపు 10 వేలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉండడంతో పని భారం పెరుగుతుందని వెంటనే ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. విద్యుత్ ప్రవేటీకరణను ఆలోచనను విరమించుకోవాలన్నారు లేక పోతే కార్మికుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 1535 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, ప్రాంతీయ కార్యదర్శి రమణయ్య, వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు. జి.మహేశ్వరరెడ్డి, 327 ప్రాంతీయ అధ్యక్షులు రవిశేఖర్ రెడ్డి, వైఎస్సార్స్ సింగం మహేశ్వరరెడ్డి, ప్రాంతీయ కార్యదర్శి. స్టాఫ్ అండ్ వర్క్స్ యూనియన్ జెన్ కో కార్యదర్శి గంగాధర్, కాంటాక్ట్ లేబర్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ ప్రాంతీయ కే. ఓబులేసు. అధ్యక్షులు నూన్ బాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా.జెన్ కో. కార్యదర్శి రాము, ప్రాంతీయ అధ్యక్ష కార్యదర్శులు, రాజేష్, సాంబ శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్. శివన్న కుమార్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని టిడిపి నాయకులు మౌర్యరెడ్డి పేర్కొన్నారు. గురువారం మే డే సందర్భంగా రాయచోటి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులతో టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్య రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాయచోటి మునిసిపాలిటీ అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మరమ్మతులకు గురైన చెత్త రిక్షాలను వెంటనే రిపేరు చేస్తామని కార్మికులకు తెలిపారు. రాబోయే రోజులలో కార్మికులందరూ సమన్వయంతో పనిచేసి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మే డే సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో టిడిపి నాయకులు మౌర్య రెడ్డి కార్మికులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం: ఏఐటియూసి

విశాలాంధ్ర-మైదుకూరు: మేడే సందర్బం గా మైదుకూరు మున్సిపాలిటీ లో నంద్యాల రోడ్డులో యువశక్తి ఆటో యూనియన్, మున్సిపాలిటీ ఆఫీసు వద్ద మున్సిపాలిటీ కార్మికులతో, ఆర్టీసీ బస్టాండ్ నందు ఆటో యూనియన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డిపో గేటు దగ్గర ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి శ్రీరాములు ఏఐటియుసి మైదుకూరు నియోజకవర్గం కార్యదర్శి ఏ.వి. శివరామ్ ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలని డిమాండ్ చేశారు. రాష్టంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని వారందరికీ ఉద్యోగం భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు రాష్టంలో ప్రభుత్వ ద్వారా రుణాలు ఇచ్చి ప్రైవేట్ ఫైనాన్స్ దోపిడీని అరికట్టాలని రుణాలను రద్దు చేసి కార్మికులను నేరుగా ప్రభుత్వమే తీసుకొని రెగ్యులర్ గా లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు.కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరై జేషన్, ప్రభుత్వ హాస్పటల్ లో ఏజెన్సీలను రద్దు చేసి ప్రభుత్వమే కార్మికులను రిక్రూట్‌మెంట్ చేసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రతకై, జీవించడానికి సరిపడే వేతనాలు, పెన్షన్ పెంపు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోసం మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం నాయకులు బి.పిరయ్య, యువశక్తి ఆటో యూనియన్ నాయకులు ఖాదర్ భాష, మాబు హుస్సేన్ చిన్న, అచ్చయ్య, షాబుద్దీన్, ప్రతాప్, మున్సిపాలిటీ నాయకులు గవ్వల వెంకటసుబ్బయ్య, ఆలీ, సాయి, చంద్ర, బండి రాజా, రమేష్ ఆర్టీసీ ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు కమల్ భాష, శ్రీను, శంకర్ రెడ్డి, షఫీ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మునయ్య, వాసు, నారాయణ పాల్గొన్నారు.

కార్మికులకు అండ ఎర్రజెండా: ఆర్‌సీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఎర్రజెండా పేదల కోసమే పుట్టింది పేదల కోసమే పని చేస్తుందని, కార్మికులకు కర్షకులకు ఎర్రజెండా ఎల్లవేళలా అండగా ఉంటుందని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. గురువారం 139 వ ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలోని ఆర్ సి పి జెండాను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎన్నో జెండాలు ఉండగా పేదలకు, కార్మికులకు వారి కష్ట సమయాలలో ఎల్లవేళలా గుర్తుకొచ్చే జెండా! ఎర్రజెండానే అని, పేదవారికి అండగా ఒక ఎర్ర జెండా మాత్రమే నిలుస్తుందని ఆయన తెలిపారు. అమెరికా సామ్రాజవాదం కార్మిక చట్టాలను పూర్తిగా అణచి వేయాలని నేపథ్యంలో కార్మికులంతా ప్రపంచ కార్మికులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైనద ని ఇలాంటి రోజు ఒకటి వస్తుందని ఆనాడు మార్క్స్ చెప్పిన మాటలు గుర్తుచేశారు, ఆయన చెప్పిన నినాదంతో పోరాడితే పోయేది ఏముంది బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదంతో కార్మికులంతా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. నగరంలో వివిధ ప్రాంతాలలోని ఆర్ సి పి, ఆర్ టి యు జెండాలను ఆవిష్కరించిన నాయకులు ఈ కార్యక్రమంలో రవి, పుష్పరాజు, గంగన్న, చంద్ బేగం, శోభారాణి ఆర్ సి పి నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

ఆంధ్రులు గర్వపడేలా అమరావతి నిర్మాణం

- కడప నూతన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: వైసిపి ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధి తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఆంధ్రులు గర్వపడేలా అమరావతి నిర్మాణం జరగనుందని కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం బద్వేల్ పట్టణం మంచూరు నూతన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 2 నేడు శుక్రవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరగను న్న అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభోత్సవంలో కడప జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజధాని పునర్నిర్మాణ పనులకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసిందన్నారు. ప్రపంచ బ్యాంకు, ఏడిబిల నుంచి రుణం మంజూరు అయిందని, జర్మనీకి చెందిన డెవలప్మెంట్ బ్యాంక్ కెఎఫ్ డబ్ల్యు నుంచి రుణం పొందేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా రాజధాని అమరావతి పూర్తి అయితే 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుందన్నారు.

లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమించాలి

- కనీస వేతనం 35వేలు ఇవ్వాలి
- 8గంటల పని విధానాన్ని అమలు చేయాలి
- మే డే కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు పి.సుభాషిణి, జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్: కార్మికులకు ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల వినోదం, ఎనిమిది గంటలకు కుటుంబ అవసరాలు అనే సూత్ర ప్రాతిపదికన మేడే అనే నినాదం ఆస్ట్రేలియాలో 1856 న పోరాటం ఆరంభమైనదని, 1886లో హై మార్కెట్ చికాగో నగరం అమెరికా దేశంలో జరిగిన పోలీస్ కాల్పుల్లో వేలాదిమంది అసువులు బాసిన రోజు మేడే అని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి సుభాషిణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ అన్నారు. 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి' అను నినాదంతో స్థానిక ఎర్రముక్కపల్లి సెంటర్ నందు ఏఐటియుసి మేడే జెండాను ఏపీ ఆశా వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సుభాషిణి ఆవిష్కరించడం జరిగినది. అనంతరం జరిగిన మీడియా సమావేశంలోపాల్గొని వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి అసువులు బాసిన కార్మిక నేతలకు నివాళులర్పించి మాట్లాడుతూ ప్రాణత్యాగం చేసి సాధించుకున్న హక్కులను 29కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ గా కుదించడానికి తీవ్రంగా ఖండించారు. మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక చట్టాలను పాత్రయాలని చూస్తుందని అన్నారు. లేబర్ కోర్స్ అమలులోకి వస్తే రాబోయే కాలంలో సంఘం పెట్టుకునే హక్కుతో సహా అనేక హక్కులు కోల్పోతామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశంలోని శ్రామిక మహిళలను మరోసారి మోసం చేసిందన్నారు. స్కీం వర్కర్లకు ఆహార భద్రతకు బడ్జెట్ కేటాయింపులు తగ్గిపోయాయి అన్నారు. తక్షణం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి కార్మికుల హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశంలోని బిజెపి ప్రభుత్వంమతోన్మాదాన్ని ప్రేరేపిస్తూం దన్నారు. దేశంలో ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు కనీస వేతనాలకు, ఉద్యోగ భద్రతకు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని సంక్షేమ బోర్డు నిధులను వాడుకున్న రాష్ట్ర ప్రభుత్వం తక్షణం వాటిని సంక్షేమ బోర్డుకు జమ చేసి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఫలాలు అందించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో కార్మిక కోడ్ లకు వ్యతిరేకంగాను, ఎనిమిది గంటల పని హక్కు కోసం పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని ఈ మేడే దినోత్సవం వేడుకలు స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. దోపిడీ రహిత సమాజం కోసం మేడే స్ఫూర్తితో కార్మికులోకం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ నరసమ్మ, బి. శాంతమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాల రాస్తే సహించం: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప: కార్మికుల హక్కులను కాలరాస్తే సహించే ప్రసక్తే లేదని ఏఐటియుసీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రమైన మైలవరంలోని బస్టాండ్ ఆవరణంలో గురువారం ఉదయం 139 మేడే సందర్భంగా ఏఐటీయూసీ జండా ఎగరవేశారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులు వెంకట రమణ, శ్రీనివాసులు మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో కార్మికుల పోరాటం ఫలితంగా 8గంటల పనీ విధానం సాదించుకున్నందుకు ప్రపంచవ్యాప్తంగా కుల మతాల కు అతీతంగా కార్మికుల జరుపుకునే ఏకైక పండుగ మేడే అని గుర్తు చేశారు.దేశ ఐక్యతకు హామీనిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విచ్ఛిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని వక్ఫ్ సవరణ చట్టం, ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న ప్రధాని మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్పొరెట్ల ఆదాని, అంబానీ లాంటి వారికి ఊడిగంగా మార్చివేశారని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలను రైల్వే, విమానయానం, పోర్టు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, విశాఖ ఉక్క సంస్థలున్నింటినీ ప్రైవేటు పరం చేయడం తగదని హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ విధానాలను సంకనేత్తుకొని అటు ఉద్యోగులను ఇటు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలికీ తిరిగి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తహతలాడుతున్నాయని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి పర్మనెంట్ చేస్తామని 73షెడ్యూల్స్‌లోని కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాలు అందిస్తామని స్కీం కార్మికులందరికీ కనీస వేతనాలు ఇస్తామని నమ్మపలికి కాలయాపన చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.అసంఘటిత రంగ హమాలీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐతో కూడినటువంటి సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐ కార్యదర్శులు కృష్ణ మునిరెడ్డి, సిపిఐ నాయకులు మధు, శ్రీనివాసులు, గురుస్వామి, శంకర్, సుబ్బన్న, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను కేంద్రం మోసగిస్తోంది

- ప్రభుత్వాలపై సమరశంఖం పూరించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర

విశాలాంధ్ర-బద్వేలు: పట్టణంలోని మార్తోమానగర్ నివాసముంటున్న మాజీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు బొజ్జ తిరుమల కొండయ్య ఆధ్వర్యంలో 70మంది విద్యార్థులు యువకులు సిపిఐ చేస్తున్న పోరాటాలను ఆకర్షించి అనుబంధ ప్రజా సంఘాలలో గురువారం సిపిఐ పార్టీలో చేరారు. సిపిఐలో చేరిన వారికి పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులను కేంద్రం మోసగిస్తోందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రత్యేక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకపోవడం మోసగించడం కాదా అని ప్రశ్నించారు. కులాల పేరుతో మతాల పేరుతో ప్రాంతీయ విద్వేషాలతో పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ఆయనకు వంతపడుతూ సీఎం చంద్రబాబు అభివృద్ధి అంటే కేవలం అమరావతి అన్న చందంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. సిపిఐలో చేరిన వారిలో గోపాల్ నరసింహ రాఘవ శివ, రాము, కృష్ణ అఖిల్ బన్నీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పట్టణ కార్యదర్శి పేద్దులపల్లి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, పివి రమణ, నాగేష్ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు పాల్గొన్నారు.

సమిష్టిగా పోరాడి సంపన్న వర్గాల దోపిడీ అరకడదాం

- మే డే సందర్భంగా ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్: సంపద సృష్టిలో భాగస్వామ్యం అవుతున్న కార్మిక వర్గాన్ని దోపిడీ చేసి సంపన్న వర్గాలైన కార్పొరేట్లకు దోచిపెట్టె పాలక ప్రభుత్వాలపై సమస్యల పోరాటాలకు సమానత్వం కావాలని గురువారం స్థానిక పాత రిమ్స్ ఆటో స్టాండ్ వద్ద మేడే సందర్భంగా ఏఐటీయూసీ జండా ఆవిష్కరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే అంటే కార్మికుల బలమైన చరిత్రకు, వారు సాగించిన పోరాటాలకు, సాధించిన విజయాలకు గుర్తుగా పాటించే ఓ జ్ఞాపకదినం. 1886లో అమెరికాలో జరిగిన హెయ్‌మార్కెట్ పోరాటం నుంచి మొదలైన ఈ ప్రయాణం, ప్రపంచం నలుమూలల కార్మికుల ఐక్యతను, వారి హక్కుల కోసం సాగించిన ఉద్యమాలను ప్రతిబింబిస్తుంది. ఈ రోజు మనం నిలబడి ఉన్న పునాది, గతంలో కార్మికుల పోరాటాల వల్లనే ఏర్పడింది. 8 గంటల పనివేళలు, కనీస వేతనం, భద్రత, సెలవులు, సంక్షేమం దానధర్మాల ద్వారా వచ్చినవి కావు కార్మికుల స్వేదం, రక్తం,త్యాగాల ద్వారా సాధించబడ్డాయి. కానీ, ఈ రోజు మళ్లీ ఆ హక్కులు గాలికి వెల్లిపోతున్నాయి. అందుకే మేడే అవసరం. కార్మిక చట్టాలలో సమూల మార్పులు. 44 కార్మిక చట్టాలను కలిపి కేవలం 4 కోడ్‌లుగా మార్చారు. ఇది కార్మిక హక్కుల తొలగింపుకు వేసిన న్యాయరూపి ప్యాకేజీ. వేతన భద్రత, ఉద్యోగ భద్రత, యూనియన్ హక్కు ఇవన్నీ ప్రమాదంలో ఉన్నాయి. కార్మికులు సంపదను సృష్టిస్తున్నారు. కానీ ఆ సంపద వారిని తాకదు. పీఫ్, ఇఎస్ఐ, హెల్త్ స్కీమ్‌లు కుదించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కనీస వేతనాలు చాలా చోట్ల ఇంకా అమలు కావడం లేదు. ప్రభుత్వం కార్మికులను వినడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రైవేటీకరణకు తీవ్రంగా వ్యతిరేకంగా పోరాడాలి. కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమం సాగించాలి. ప్రజల ఆస్తి ప్రైవేటు చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలి. సంక్షేమ కార్యక్రమాల పునర్నిర్మాణం కోసం ఒత్తిడి తేవాలి. సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, ఏఐటియుసి నగర కార్యదర్శి జి మద్దిలేటి, ఏఐటియుసి నగర నాయకులు శంకర్ నాయక్, పి మల్లికార్జున, పుల్లయ్య, రెడ్డి పాల్గొన్నారు.

ఇంటి పనివారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేడే

విశాలాంధ్ర-కడప రూరల్: కడప నగర 11వ డివిజన్ మృత్యుంజయ కుంటలో డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వడ్ల భాగ్యలక్ష్మి ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కేక్ కట్ చేసి కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, సుబ్బమ్మ, సుకన్య, దేవా,



భాగ్యమ్మ, మల్లికా, గంగమ్మ, పెంచలమ్మ, మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అరెస్టులు, దాడులా?

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని ప్రభుత్వాలను ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డిని హౌస్ అరెస్టు చేసి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం హేయ మైన చర్యా అని కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యు లు, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ ఆక్షేపించారు. 10సంవత్సరాల క్రితం రాష్ట్రం లో టిడిపి, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధి కారంలో ఉండి అమరావతిని ఢిల్లీని తలదన్నె రాజధానిలా నిర్మిస్తామని మట్టి, నీరు తీసుకు వచ్చి శంకుస్థాపన చేసి మరలా పది సంవత్సరాల తర్వాత ఇప్పుడు హంగు ఆర్భాటాలు చేస్తూ అదే పాట పాడడం హాస్యాస్పదంగా ఉందని, ఈ అంశాన్ని ప్రశ్నించినందుకు అరెస్టులు చేస్తారా ! అని ఆయన దుయ్యబట్టారు. గత కొన్ని రోజుల క్రితం కాశ్మీర్ రాష్ట్రం, పేహెల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని, భద్రత కట్టుదిట్టంగా లేనందునే దాడి జరిగిందని,అంతటి సమస్యాత్మక ప్రాంతమైనటువంటి కాశ్మీర్ లో భద్రత ఎందుకు తక్కువగా ఉందని, ప్రశ్నిస్తూ? భారతీయ ఐక్యతను విభజించాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి ప్రశ్నలు అడిగినందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడులు చేయడం హేయమైన చర్యా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా, ఆంధ్ర రాష్ట్ర ప్రజల్ని మభ్యపెడుతూ మోసం చేస్తున్నటు వంటి ప్రధాని మోడీ వెంటనే తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఇచ్చిన హామీలను, నెరవేర్చి ఇచ్చిన మాట నిలబెట్టుకోని, ఆంధ్ర రాష్ట్రానికి సంజీవని లాంటి "ప్రత్యేక హోదా" ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

మళ్లీ పోరాటాలే శరణ్యం

- సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్: దశాబ్దకాలంపాటు మోడీ నేతృత్వంలోని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందనీ, హక్కుల పునరుద్ధరణ జరగాలంటే మళ్లీ పోరాటాలే శరణ్యమని సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికుల దినోత్సవమైన మేడేను పురస్కరించుకుని మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర గల ఆటో స్టాండ్ వద్ద ఏఐటియుసి పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలోని శ్రామికవర్గ, అన్ని వర్గాల కష్టజీవుల జీవనోపాధిపై అమానుష దాడులకు పాల్పడుతోందన్నారు. మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను సాధనకై ఉద్యమించాలన్నారు. కార్మిక చట్టాలను, కార్మిక హక్కుల సాధించుకోవడం కోసం మేడే స్ఫూర్తితో ఉద్యమాలే శరణ్యమన్నారు. నాడు కార్మికులు అనేక పోరాటాలు చేసి కార్మిక హక్కులు, సమ్మె హక్కు, కార్మిక చట్టాలను తీసుకునిరావడం జరిగిందన్నారు. నేడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులు లేకుండా, సమ్మె చేసే హక్కు లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను, సమ్మె హక్కును కాపాడుకోవడం కోసం ఉద్యమించాలన్నారు. అనంతరం ఆటో కార్మికులకు స్వీట్స్ పంపిణీ చేసి కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి మద్దిలేటి, మల్లికార్జున, ఆటో కార్మిక సంఘం నాయకులు శివరాం, కృష్ణారెడ్డి, భాస్కరరెడ్డి, పెంచలయ్య, శ్రీను, రమేష్, ఓబుల్ రెడ్డి, నాయుడు, ఎల్లారెడ్డి, సూరి తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో సమస్యలపై పోరాడుదాం

- కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్మిక దినోత్సవాన్ని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్మిక శాఖ విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా వెంకట రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య హాజరై కార్మిక విభాగం జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జకరయ్య విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ మే,1, 1886న, పాలకవర్గాల దమన కాండలో

చికాగో (అమెరికా) కార్మిక వర్గం రక్తం చిందించిందన్నారు. ఉరి కొయ్యలను సైతం లెక్క చేయక సాధించిన పోరాట ఫలితంగానే 8గంటల పనిని ప్రపంచం ఆమోదించవలసి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటరమణారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి రాష్ట్ర కార్మిక విభాగం ఉపాధ్యక్షులు, ఫైరోస్ హుస్సేన్ జిల్లా కార్మిక విభాగం ఉపాధ్యక్షులు, సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు, సయ్యద్ గౌస్ పీర్ డిసిసి ప్రధాన కార్యదర్శి, భువన్ ఏకాదశి రెడ్డి, డిసిసి కార్యదర్శి, ముబారక్ భాషా, కడప నగరం మైనార్టీ అధ్యక్షులు, సంజయ్ కాంత, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు, సుశీల్ కుమార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హరి ప్రసాద్, మనోజ్ కుమార్,హమీద్, గద్దె సునీత పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-సుండుపల్లె: ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు నాయుడు గురువారం సుండుపల్లి లో ఒక ప్రకటనలో తెలిపారు. 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను సుండుపల్లి గిరిజన గురుకుల బాలుర పాఠశాల నందు మూడవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అలాగే నాలుగో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు బ్యాక్ లాక్ ఖాళీలను నింపేందుకు ఈనెల 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇతర సమాచారం కోసం 9441146908, 98666 24837 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఆసక్తిగల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు.

ఐటిఐలో అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-లింగాల: లింగాలలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ శేషారెడ్డి తెలిపారు. 10వ తరగతి పాసైన విద్యార్థుల కోసం ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, సివిల్, డీజిల్ మెకానిక్, కోపా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి ఉన్న విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండల కేంద్రంలోని పాత బజారులో గురువారం తెల్లవారు జామున అమ్మవారిని కార్యనిర్వాహకులు ఊరేగింపుగా తీసుకువచ్చి వేపమండలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మందిరంలో గంగమ్మ తల్లి ప్రతిమను ప్రతిష్ఠించారు.గంగమ్మ తల్లి చుట్టూ భక్తులు ప్రదక్షిణలు నిర్వహించి మొక్కుబడి తీర్చుకున్నారు. గంగమ్మ జాతర నిర్వహణ కమిటి సభ్యుల అద్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది.గంగమ్మ జాతరకు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకుని గంగమ్మ తల్లి దీవెనలు పొందారు.భక్తుల తాకిడి పెరిగిపోయింది.గంగమ్మ గుడి దగ్గర భక్తులను అదుపు చేయడం సాధ్యం కాలేదు.భక్తుల కోసం కొంతమంది భక్తులు స్వచ్ఛందంగా మంచినీళ్లు, మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేసి దాహాన్ని తీర్చారు.టౌన్‌లో రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. గంగమ్మ జాతరలో ఎక్కడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా బారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.సిసి కెమెరా లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

కార్పొరేట్ సంపద పునః పంపిణీ చేయాలి

- అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: 139 మేడే సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయ కులు గంగిరెడ్డి గురువారం జెండాను ఎగురవేయగా పాత బస్టాండ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి విగ్రహం వద్ద ఏఐటీయూసీ సీనియర్ నాయకులు దండు రవి జండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు ప్రసాదు. చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 1886 లో చికాగో నగరంలో కార్మికుల పోరాటం ఫలితంగా 8 గం పనీ విధానం సాదించుకున్నందుకు ప్రపంచవ్యాప్తంగా కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందూ, ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా కార్మికుల

జరుపుకునే పండుగ మేడే అని గుర్తు చేశారు. దేశ ఐక్యతకు హామీ నిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విచ్ఛిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని మొన్న వక్ఫ్ సవరణ చట్టం నిన్న ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తహతలాడుతున్నాయని ఆరోపించారు. అసంఘటిత రంగ హమాలీ, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐతో కూడినటువంటి సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రతాప్, గంగాధర్, రాజేష్, జైపాల్, గ్రేస్అమ్మ, శేఖర్ ఏఐటీయూసీ నాయకులు నాగేంద్ర, లాల్ భాష, సుభాన్, సంతోష్,చిన్న సుమన్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కుమారి, సంపూర్ణ, ఉష తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలో కార్మికుల ప్రదర్శన

విశాలాంధ్ర-బద్వేలు: ఎనిమిది గంటల పని అమలుకు 44 కార్మిక చట్టాలు పునరుద్ధరణ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు కోరుతూ మేడే ఉద్యమ పోరాట స్ఫూర్తితో సంఘటిత పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి లేవాకు నాగ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మేడే వేడుకలు ఏఐటీయూసీ కడప జిల్లా బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల అరుణపతాకాలు ఆవిష్కరించి సభలు సమావేశాలు నిర్వహించి పట్టణంలో కార్మిక ప్రదర్శన నిర్వహించారు. సెంటర్లో నాలుగు రోడ్డు కోడలి నందు ఏర్పాటుచేసిన సభలో ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి లేవాకు నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం రద్దు చేసి కార్మికులను కట్టుబానిసలను చేస్తుంద

న్నారు. కార్మికులు జీవించే హక్కు హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లు తేవడం జరిగిందన్నారు. అంతర్జాతీయ కార్మిక చట్టాలు, న్యాయ సూత్రాలు ఉల్లంఘిస్తూ ఎనిమిది గంటల పనికి తిలోదకాలిస్తూ 12 గంటలు పనికి అమలుకు పూనుకుంటుందన్నారు. ఇది పూర్తిగా దేశంలో 70 కోట్ల మందికి పైగా వున్న కార్మికులను కట్టు బానిసలను చేయడం తప్ప మరొకటి కాదన్నారు. కార్పొరేట్, బడా పెట్టుబడిదారుల సంక్షేమమే లక్ష్యంగా కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కి కార్మికులకు తీరని ద్రోహం తలపెడుతుందన్నారు. ఎనిమిది గంటల పని హక్కు పరిరక్షణ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు కోరుతూ ఈనెల 20 న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గుంటి వేణు, మున్సిపల్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు వి వీరశేఖర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా కార్యదర్శి పి.వి రమణ, ఏఐటిసి పట్టణ కార్యదర్శి ఇర్ల నాగేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పడిగ వెంకటరమణ కార్యదర్శి ఇమ్మానుయేల్, గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య, వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశం,పోరుమామిళ్ల ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి పీరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జెర్రీ అధ్యక్షుడు పి నాగరాజు, మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున, మధు శ్రీను, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జయమ్మ జయలక్ష్మి, లక్ష్మీదేవి, వెంకటసుబ్బమ్మ మహిళలు కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

గాలివీడు జోరుగా గాలీవాన

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో గురువారం జోరుగా గాలీ వాన కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండ వేడిమి అధికంగా ఉండగా.. ఆ తర్వాత వాతావరణం మారింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. ఆ తర్వాత ఈదురుగాలులతో ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో రాయచోటి ప్రధాన రహదారిపై పెద్ద వృక్షం నేలకొరిగింది. అంతేగాక చాలాచోట్ల మామిడి తోటల్లో మామిడి పండ్లు ఈదురుగాలులకు నేల పాలయ్యాయి. రహదారులపై వాహనదారులు పలురకాలుగా అవస్థలు పడ్డారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసురెడ్డి పేర్కొన్నారు. 27వ డివిజన్‌లో గురువారం ఉదయం పెన్షన్ దారులకు ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. అనంతరం డివిజన్లో మన కడప-స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడపడితే అక్కడ చెత్త, చెదారాలు వేసి, వ్యాధులు కొని తెచ్చుకోకూడదని, చెత్తను చెత్త బండ్లకు ఇవ్వాలని స్థానిక ప్రజలకు సూచించారు. అంటు రోగాలు ప్రబలకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మాసాపేట కూడలిలో చేస్తున్న సేవలకు గాను పారిశుద్ధ్య కార్మికులను దృశ్యాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

విద్యార్థులను అభినందించిన ఎంఈఓ

విశాలాంధ్ర-జమ్మలమడుగు: పట్టణంలోని రేడియన్స్ హైస్కూల్ ప్రాంగణంలో 2024-25 పదవ తరగతి పాసైన విద్యార్థులకు అభినందన సభ కరస్పాండెంట్ దస్తగిరి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి నుండి బయలుదేరే సమయం కాలేజీ నుంచి వచ్చే సమయాన్ని తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. ఈ సమావేశంలో పెద్దముడియం ఎంఈఓ చౌడయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంతో ముఖ్యమని తెలియజేశారు.అలాగే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి వచ్చారని చెప్పారు.మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని ఆ చదువును మీరు ఇంకా కష్టపడి చదవాలని అన్నారు. హిందీ పండిత్ బికారి సాహెబ్ హిందీ పాటలతో చదువు గురించి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ హర్షద్, సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ చింతకుంట సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంపై బిజెపి నాయకుల దాడి అప్రజాస్వామిక చర్య: మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: విజయవాడలో బుధవారం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం పైనా అలాగే,పీసీసీ అధ్యక్షురాలుషర్మిలారెడ్డి పై కాంగ్రెస్ నాయకులపై బిజెపి నాయ కులు, కార్యకర్తలు కోడి గుడ్లతో టమాటా లతో దాడి చేయడం అప్రజాస్వామిక , పిరికిపంద చర్య అని రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ విభజన చట్టంలో సెక్షన్ 94,సబ్ సెక్షన్ 3 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాజధానిలో సచివాలయం, అసెంబ్లీ, రాజ్ భవన్, హైకోర్టు, రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. కానీ 11 సంవత్సరాలు అయినా కేంద్రం లోని బిజెపి ప్రభు త్వం ఏమాత్రం పట్టించుకోలేదని ఈ అంశాన్ని ప్రస్తావిస్తే కాంగ్రెస్ నాయకులపై కోడిగుడ్లతో దాడి చేస్తారా? అని ప్రశ్నించారు.

2015 అక్టోబర్ 22 న విజయదశమి నాడు పార్లమెంటు మట్టి, యమునా నది నీటిని తెచ్చి నరేంద్ర మోడీ ఉద్దండ రాయుని పాలెం వద్ద రాజధాని అమరావతికి శంఖు స్థాపన చేశారుకానీ పనులు జరగ లేద న్నారు. 10 ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వుండిపోయా యన్నారు. చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లు మే 2 వ తేదీన మళ్ళీ శంఖు స్థాపన చేయబోతున్నారు. ఈ విషయాన్ని ప్రస్థావించినందులకు కాంగ్రెస్ నాయకులపై టమోటా లతో దాడి చేస్తారా? రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాధినేతలనే తరిమి కొట్టిన కాంగ్రెస్ పార్టీ కొందరు బిజెపి నాయకుల తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు బెదిరిపోదని తులసి రెడ్డి అన్నారు.

సింహాచలం దుర్ఘటన

పరమ పవిత్ర పుణ్య క్షేత్రం సింహాచలం లో చందనోత్సవం సందర్భంగా బుధవారం గోడ కూలి 7 మంది భక్తులు చనిపోవడం విషాదకరం, బాధాకరం అని తులసి రెడ్డి అన్నారు. మానవ వైఫల్యం వున్నట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. విచారణ కమిటీ నివేదిక అందిన వెంటనే కారకులపై తగు చర్యలు తీసుకోవాలని గత కొంత కాలంగా దేవాలయాల వద్ద వరుస సంఘటనలు జరుగుతున్నాయన్నారు. .తిరుమల కల్తీ నెయ్యి,తిరుపతి తొక్కిసలాటలో 6 మంది చనిపోవడం, టిటిడి గోశాలలో గోవులు చనిపోవడం, కాశీనాయన క్షేత్రంలో కట్టడాలు కూల్చడం, ఇప్పుడు సింహాచలంలో గోడ కూలి ఏడుగురు చనిపోవడం ఇలా అనేక దుస్సంఘటనలు జరిగాయని ఇవి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి సూచించారు.

అభిమానుల మధ్య ఓతూరు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందులలో వెల్లువెత్తిన అభిమానుల మధ్య పాత ఎమ్మెల్యే ఆఫీస్ నందు గురువారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర నూరు భాషా సంఘం ప్రెసిడెంట్ ఓతూరు రసూల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదినం వేడుకలకు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, స్నేహితులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేకు కటింగ్ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఓతూరు రసూల్ మాట్లాడుతూ ఈ అభిమానం వెలకట్టలేనిదని నా జన్మదిన వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ మీకు ఎప్పుడు రుణపడి ఉంటానని తెలియజేశారు. ప్రత్యేకంగా నా జన్మదిన వేడుకలకు విచ్చేసిన వైయస్ మనోహర్ రెడ్డికి వైసిపి నాయకులకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.

వేంపల్లి ఈవోగా రామసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఎట్టకేలకు వేంపల్లి పం చాయతీ ఈవోగా రామసుబ్బారెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈవో లేని కారణంగా పారిశుధ్య పడకేయడం, కార్మికులకు వేతనాలు చెల్లంచకపోవడంతో ఒక విధంగా పాలన అస్తవ్యస్తంగా మారింది. మరో వైపు దో మల స్త్వైర్యవిహారం, మరోవైపు జ్వరాలు విజృంబించడంతో పరిస్థితి దిగజారిపోయింది. ప్రజలు అసహ్యంచుకునే వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు, పులివెందుల అసెంబ్లీ కో ఆర్డినేటరు ధ్రువకుమార్‌రెడ్డి, నాయకులు కలిసి ధర్నాలు, ఆందోళనలు, నిరసనలు వ్యక్తంచేశారు. ఈ పరిణామ క్రమంలో వేంపల్లె పంచాయతీ వైపు దృష్టి సారించాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, జిల్లా అధికారులకు ఇటీవల తులసిరెడ్డి లేఖ కూడా రాశారు. కాంగ్రెస్‌పార్టీ నిరసనలకు స్పందించిన ప్రభుత్వం వేంపల్లె ఈవో నియామకం ఆగమేఘాల మీద చేపట్టింది. ఇప్పుడు ఈవో కొలువు తీరడంతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తంచేశారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: మండలంలోని చిన్నాయపల్లె తెలుగుగంగ కాలువ సమీపాన గుర్తు తెలియని శవం లభ్యమయింది. చిన్నాయపల్లి గ్రామస్తులు గురువారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుని శరీర భాగాలు చల్లాచెదురుగా అక్కడక్కడ పడి ఉన్నాయి. మృతుడిని గుర్తించడానికి వీలు లేకుండా ఆనవాళ్లు ఉన్నాయి.మృతుడి ఆనవాళ్లను పట్టి నెల రోజులు పైనే మృతి చెంది ఉంటాడని సమాచారం. మృతి చెందిన వ్యక్తి 35 సంవత్సరముల వయస్సు కలవాడని ఊహించడం జరిగింది. హత్య లేక ఆత్మహత్య అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

శ్రమదోపిడి, ప్రైవేటీకరణ, విధానాలను త్రిప్పి కొడదాం రండి

- మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్: 139 మేడే సందర్భంగా కడప నగరంలోని విద్యుత్ భవన్, ట్రాన్స్‌కో కార్యాలయాల ముందు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామలింగా రెడ్డి, ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జునరెడ్డిలు మాట్లాడుతూ మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, ఏపీ ఎక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె బ్రహ్మానంద రెడ్డి, ట్రాన్స్కో కన్వీనర్ వేణుగోపాల్ లు మాట్లాడుతూ 1920లో ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటి నుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మేడే ను పాటించడం జరుగుతుంది. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగ, కార్మిక నాయకులు ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డి, రామచంద్రారెడ్డి, కేశవ, హరి కేశవరెడ్డి, దస్తగిరి, ప్రకాష్ రావు, హాజీ భాష, జయకృష్ణారెడ్డి, విశ్వనాధరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ప్రసాద్, రామాంజనేయరెడ్డి, శివరామిరెడ్డి, భాస్కర్, నటరాజ్, నరసింహులు, ఉదయ్‌కుమార్, రమణనాయక్, విజయ్ కుమార్, రఘు, రమణ, శ్రీను పాల్గొన్నారు.

బ్రహ్మసాగర్ రిజర్వాయర్‌లో జారిపడి వ్యక్తి గల్లంతు

- పోలీసులు గాలింపు చర్యలు మృతదేహాన్ని లభ్యం

- మృతుడు కర్ణాటక వాసిగా గుర్తింపు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల కేంద్రంలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లో స్నానానికి వెళ్లి ప్రమాద శాతంతో నీటిలో జారి పడి గల్లంతు కావడంతో వెంటనే బ్రహ్మంగారిమఠం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లు ద్వారా మృతదేహాన్ని బయటికి తీయడంతో మృతుడు కర్ణాటక వాసిగా గుర్తించారు మృతుడు కుటుంబ సభ్యులతో కలిసి బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు వచ్చి సరదాగా బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లకి వెళ్లి ప్రమాద శాతంతో నీటిలో జారీ పడడంతో మృతుడు గోపాల్ మృతదేహాన్ని పోస్టుమార్ట ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు ఈ మేరకు విచారణ చేపట్టి బ్రహ్మంగారిమఠం ఎస్సై, చంద్రశేఖర్, ఏఎస్ఐ గుర్రప్ప కేసు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐటియుసి జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం మండల కేంద్రంలోని టోల్ గేట్ వద్ద ఏఐటియుసి అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, కోడూరు పంచాయితీ కార్యాలయం వద్ద అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్, రైల్వే స్టేషన్ వద్ద అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల కృష్ణచైతన్య, జిల్లా ఉపాధ్యక్షులు పోకూరు మురళి ఏఐటియుసి జెండా ఆవిష్కరించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య,సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పాండురంగయ్య, కార్యదర్శి వల్లెపు మల్లిఖార్జున, భాస్కర్ తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గాలి వానకు విరిగిన విద్యుత్ స్తంభాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం లోని పరిధిలోనే నాగిశెట్టి పల్లె గ్రామంలో సాయంత్రం సమయంలో గాలి వాన రావ డంతో విద్యుత్ స్తంభాలు విరిగి పడడంతో పక్కనే ఉన్న గేదెలు ఒక్కసారిగా పరువులు తీసాయి. విద్యుత్ తీగలు నేలమీద ఉండడం తో అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు తొలగించి ప్రయత్నాలు చేపట్టారు ఒక్కసారిగా గాలి వాన చుట్టుముట్టడంతో గ్రామస్తులు కొంత భయంధారణకు గురయ్యారు ప్రజలకు విరిగిన విద్యుత్ స్తంభాలు రోడ్లకు అడ్డంగా చిందరవందరగా ఉండడంతో ప్రజలకు ఇబ్బందికి లేకుండా తొలగించ కార్యక్రమం అని అధికారులు చేపట్టారు విద్యుత్ అంతరంగం కలిగింది బద్వేల్ నుండి గ్రామాలకు బిమఠం నుండి గ్రామాలకు వెళ్లే విద్యుత్‌లైన్లు కూడా అంతరాయం కలిగాయి.

ఎంబీఏ ఎంసీఏలో ఉత్తమ ఫలితాలు సాధించిన స్పిరిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-కడప: జేయన్‌టీయూ అనంత పురం విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎంసీఏ అండ్ ఎంబీఏ ఫలితాలలో స్పిరిట్స్ కళా శాల విద్యార్థులు యూనివర్సిటీ టాపర్స్‌గా నిలిచారని కరస్పాండెంట్ నిర్మల, డైరెక్టర్ ఎంసి రవీంద్ర పేర్కొన్నారు.గురువారం జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఎంబీఏ,ఎంసీఏ ఫలితాల్లో కడప నగరం స్థానిక రిమ్స్ రోడ్డులో గల స్పిరిట్స్ కళాశాల ఎంసీఏ విద్యార్థులు 95%, ఎంబీఏ విద్యార్థులు 92 శాతం ఉత్తీర్ణత సాధించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంసీఏ విభాగంలో ఎస్ గురు పార్వతి (90%), జె.లక్ష్మి ప్రసన్న (89.8%), ఎస్. శాఫినూన్ (89.6%) మార్కులతో కాలేజీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో టాపర్స్‌గా నిలిచారు. ఎంబీఏ విభాగంలో వై అక్షయ (89%), ఎస్. భావన (88%), డి. హేమంత్ చంద్ర (86.75%) మార్కులతో కాలేజి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో టాపర్స్‌గా నిలిచారని పేర్కొన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్. నిర్మల, డైరెక్టర్ ఎం సి రవీంద్ర, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ కుమార్, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

నామకరణం వేడుకలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: నామకరణ కార్యక్రమం అనేది ఒక వ్యక్తికి లేదా వ్యక్తులకు అధికారికంగా పేరు పెట్టే దశ అని చెప్పవచ్చును. సంస్కృతులు, మతాలను బట్టి ఆచార పద్ధతులు మారుతూ ఉంటాయి. ముస్లింల సంప్రదాయ బద్ధంగా రాయచోటి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త న్యామతుల్లా మనవరాలి నామకరణ వేడుక సందర్భంగా స్థానిక గఫారియా ఫంక్షన్ హాల్లో విందు భోజనం ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఆహ్వానించారు. న్యామతుల్లా ఇచ్చిన ఈ విందు భోజనంలో టిడిపి నాయకులు గవర్నర్ జాఫర్ అలీ ఖాన్, మాజీ ఎమ్మెల్యే నారాయణ రెడ్డి బావమరిది రమణారెడ్డి, టిడిపి మైనార్టీ సెల్ రాయచోటి పట్టణ మాజీ అధ్యక్షుడు కె.ఇమ్రాన్ ఖాన్. టిడిపి శ్రేణులు గజనఅలీ ఖాన్, మహబూబ్ అలీ ఖాన్, టిడిపి మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నామకరణం చేసి ఊయలలో వేసిన న్యామతుల్లా మనవరాలికి ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు అభినందించాలి.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో పారిశుధ్య కార్మికులకు సన్మానం లభించింది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని గురువారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు వేంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన ప్రకాశం, గంగమ్మ అను పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ కార్మికుని స్వేదం వెలకట్టలేనిది అన్నారు. మానవ నాగరికత ప్రస్థానం అంతా కార్మికుల కష్టంతోనే ఉందన్నారు. పారిశుధ్య కార్మికులు చేసే సేవ తల్లి చేసే సేవకంటే ఎక్కువ అన్నారు. కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తులసిరెడ్డితో పాటు ఆయన సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ,,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, పెండ్లి మర్రీ మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాస్,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమారాజా, వేమయ్య, బద్రీనాథ్, నాగ రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-సుండుపల్లె: ఇటీవల నూతనంగా మంజూరైన వితంతు పింఛన్లను మట్లి గ్రామ సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి ఆధ్వర్యంలో గురువారం సచివాలయ ఉద్యోగులు కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ మట్లి గ్రామానికి మజురైన పింఛన్లను వారు లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగార్జునాచారి మాట్లాడుతూ లబ్ధిదారుల అవసరాలను, పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వారికి నూతనంగా పింఛన్లు మంజూరు చేయడం జరిగింది. అధికారుల సూచనల మేరకు అర్హత గల ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయుటకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులై ఉండి పింఛన్లు రాని వారు తన దృష్టికి తీసుకొస్తే వారికి పింఛన్లు మంజూరయ్యే విధంగా చూస్తానని తెలిపారు. మట్లి గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీధర్, మహిళా కానిస్టేబుల్ రమ్య పాల్గొన్నారు.

రాజధాని అమరావతికి మఠంవాసులు తరలింపు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని వివిధ గ్రామాల నుండి డ్వాక్రా సంఘాల సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి పర్యటన మోడీ సభకు, ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సభకు పునర్ నిర్మాణం కొరకు బ్రహ్మంగారి మఠం మండలం నుండి దాదాపుగా 60మందిని అమరావతికి మన మండలం నుండి పంపడం అయినది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్యామల దేవి, బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్ దామోదర్ రెడ్డి మండల ప్రజా పరిషత్ ఏవో మల్లికార్జునరావు, మండల ప్రజా పరిషత్ జూనియర్ అసిస్టెంట్ సుజనేంద్ర, వెలుగు సిసి బాలయ్య, విఆర్వో సుధాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొనడం జరిగినది.

అందరికీ గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి

- ఎంపి మిథున్ రెడ్డి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని రాజంపేట పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ (హెంశాఖ) సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు,వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి భక్తిశ్రద్ధలతో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపి కి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఎంపి రెండు చేతులు ఎత్తి ప్రజలకు అభివాదం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోలెంకోట రత్నమ్మ, సర్పంచ్ బుడిగి శివయ్య,ఉప సర్పంచ్ తోట శివసాయి,పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు,ఆర్యవైశ్య సంఘం నాయకులు గునిశెట్టి రమేష్,మేడా వెంకటసుబ్బయ్య,విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-సుండుపల్లె: చిన్న గొల్లపల్లి గ్రామ పంచాయతీ లోని బొల్లువాళ్ళపల్లిలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు యస్. వి.రమణ గౌడ్, సుండుపల్లె మండలం చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీ లోని బొల్లువాళ్ళపల్లి లో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు యస్. వి. రమణ గౌడ్, సుండుపల్లె మండలం నందు పర్యటిస్తూ సుండుపల్లి టౌన్ ఇందిరానగర్ వీధి నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు టీడీపీ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో మే డే దినోత్సవం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మేడే దినోత్సవం సందర్భంగా స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మే డే సందర్భంగా ముందుగా పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మే డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్లు బంగారు రెడ్డి, సీఎస్ ఖాజా, జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహా రెడ్డి, పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షులు షేక్ ఖాజాపీర్, చంద్ర ఓ బుళరెడ్డి, మురళీ, నాగరాజు, ముని వంశీధర్ రెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

షర్మిల రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడం హేయమైన చర్య

- ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిలా రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాష పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం ప్రధాన మంత్రి నరేంద్ర మోడి శంఖుస్థాపన చేసిన ప్రాంతానికి వెళ్లి ప్రశ్నించాలి అనుకుంటే హౌస్ అరెస్ట్ చేసి వెళ్లకూడదని ఆంక్షలు విధించారని అన్నారు. విజయవాడ పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతుంటే బీజేపి కార్యకర్తలు వచ్చి దాడి చేయడం వారి వైఫల్యానికి నిదర్శణం అన్నారు. గడిచిన పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందేంటి? చేసిందేంటి? అని, 2014 నుంచి 2019వరకు చంద్రబాబు చేసింది ఏమి లేదని, కేవలం గ్రాఫిక్స్‌కే పరిమిత మయ్యారని పేర్కొన్నారు. 2019 నుంచి 2024వరకు జగన్ మూడు రాజధానులను మూడు ముక్కల ఆట ఆడారని, తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం టీడీపీ, వైకాపాలు ఆంధ్ర రాష్ట్రాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు అని, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తా మంటే మన రాష్ట్ర ప్రభుత్వం సంబర పడుతుందని, ఆంధ్రప్రదేశ్ ప్రజల మీద అప్పుల భారం వేయద్దు అని, మనకు కావలసింది రుణాలు కాదు మనకు హక్కులు కావాలి అన్నారు. కావలసింది ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ అని, ప్రత్యేక హోదా వస్తే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తద్వారా అనేక పరిశ్రమలు వచ్చి లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి అని తెలిపారు. అటు కేంద్రంలో అయినా ఇటు రాష్ట్రంలో అయినా ప్రజల సమస్యల గురించి ప్రశ్నించి ప్రజల పక్షాన నిలబడేది కేవలం కాంగ్రెస్ పార్టీయే అన్నారు.

విద్యారంగ శ్రేయస్సే ఎస్టీయు ధ్యేయం

విశాలాంధ్ర-బద్వేలు: ఉపాధ్యాయ, విద్యారంగ శ్రేయస్సే ఎస్టీయు ధ్యేయమని ఆసంఘ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఇలియాస్ భాష,సంగమేశ్వరరెడ్డిలు పేర్కొన్నారు. ఎస్టీయు బద్వేలు మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం బద్వేలులోని విశ్రాంత ఉద్యోగుల భవనం నందు మండలశాఖ అధ్యక్షుడు ఎస్. రమేష్ రాజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇటీవల వెలువడిన పదోతరగతి పరీక్షా ఫలితాలలో బద్వేలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల యందు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన రమణారెడ్డి, ఇలియాస్ భాష, సంగమేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే ఉద్భవించి, ఆనాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఎస్టీయు అన్నారు. ఆనాటి పాలకులు, ప్రభుత్వాల నుండి సాధించుకున్న ఫలితాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడుస్తూ, ఉపాధ్యాయ ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించడం అన్యాయమన్నారు. ఉద్యమాలు, పోరాటాలు చేసి సాధించుకున్న పాత పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, సిపియస్‌ను ప్రవేశపెట్టి ఉద్యోగుల భవిష్యత్తును నడిరోడ్డుపాలు చేసే ప్రభుత్వ చర్యలు గర్హనీయమన్నారు. వెంటనే పన్నెండవ పీఆర్సీని నియమించి, 30 శాతం ఐఆర్ ను ప్రకటించాలన్నారు. పదకొండవ పీఆర్సీ బకాయిలు, డిఏ బకాయిలను ఎపుడు చెల్లిస్తారో చెప్పకుండా మౌనం వహించడం తగదన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మెమెంటో, మెడల్, బహుమతి గా ఫైల్, బ్యాగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి. వెంకటసుబ్బారెడ్డి, మండల విద్యాశాఖాధికారి ఎన్.చెన్నయ్య, రాష్ట్రకమిటీకౌన్సిలర్ చింతం రెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పి వి కృష్ణారెడ్డి, జిల్లా ఆర్థికకార్యదర్శి జి.రామ్మోహన్, రాష్ట్రకమిటీ కోకన్వీనర్ ఎన్.వెంకటసుబ్బయ్య, జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు పద్మనాభరావు, రామసుబ్బయ్య, రీజినల్ కన్వీనర్ యం.సుబ్బరాయుడు రీజనల్ కోకన్వీనర్ టి.వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు బి.సుబ్బారెడ్డి, శివరాజ్, జకరయ్య, సి.నంసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, గురయ్య, రమణారెడ్డి, థామస్, విజయభాస్కర్ రెడ్డి, మేకరామసుబ్బయ్య, బి.శ్రీనివాస్, జి.గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పాల ఏకరిలను బిసిలో చేర్చిన ఘనత వైఎస్ఆర్ దే



విశాలాంధ్ర-సంబేపల్లె: పాల ఏకరి కులస్థులను బిసిలో చేర్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శెట్టిపల్లె గ్రామం పాలెంగడ్డ పాపన్నగారిపల్లెలో వైఎస్ఆర్‌సిపి నాయకులు ఉమా మహేశ్వర నాయుడు బామ్మర్ది మహేష్ నాయుడు ఇచ్చిన విందులో డిసిఎంఎస్ మాజీ చైర్మెన్ అవుల విష్ణు వర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు గొర్ల రమేష్ రెడ్డిలతో కలసిశ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పెద్దపీట వేశారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగన్ దేఅన్నారు. బిసిలంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని మాజీ సీఎం జగన్ నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కలకడ నాగిరెడ్డి, వైసిపి నాయకులు గొర్ల అనిరుద్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, వాయల్పాటి ఆనంద్ కుమార్ రెడ్డి, లాయర్ శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా ప్రకటించడంతో పాటు విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలు అన్నింటిని అమలు చేసి ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని డబుల్ ఇంజన్ సర్కార్ నాయకులకు రాష్ట్ర పర్యటన చేసే నైతిక హక్కుల ఏదని అన్నారు. రాష్ట్ర ప్రజలకు పెద్దన్నగా ఉంటానని ఎన్నికల ప్రచార వేల ప్రజలకు కొండంతో అండను ప్రకటించిన నరేంద్రమోడి నమ్మక ద్రోహానికి పాల్పడ్డాడని, పునర్వ్యవస్థీకరణ బిల్లుకు కావలసిన సవరణలు చేయడంలోనూ ప్రధాని అయిదు సంవత్సరాలు ప్రత్యేక హోదా ప్రకటన చేయించడంలోనూ రాజ్యసభ చర్చల్లో 10సంవత్సరాలు కావాలని ఒత్తిడి చేయడంలోనూ తదుపరి అధికారం తమదేనని మేడు వచ్చాక 10సంవత్సరాలు ఇస్తామని చెప్పడంలో వెంకయ్య నాయుడు ఆనాడు ముందుండి కీలక పదవులు అనుభవించిన తర్వాత నోరు విప్పకపోవడం బాధాకరం అన్నారు. నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయాణిస్తున్న డబుల్ ఇంజన్ సర్కార్ నాయకులందరూ తక్షణమే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలు అమలు చేస్తామని ఖచ్చితంగా స్టేట్‌మెంట్ ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో డబుల్ ఇంజన్ సర్కార్ బండిని వచ్చే ఎన్నికల్లో విద్యార్థులు, యువకులు, కవులు, రచయితలు, మేధావులు, లాయర్లు, డాక్టర్లు, రైతులు, కార్మికులు అందరూ కలిసి పెద్దుకు పంపించే ప్రయత్నం చేసి సక్సెస్ అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం

- ఏఐటియూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 1836 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో 8గంటల పని విధానం కోసం కార్మికులు వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించి సాధించుకున్న విజయాలకు చిహ్నంగా, ఆ అమరుల త్యాగానికి నివాళులర్పిస్తూ 139వ మే డేను జరుపుకుంటున్నట్లు ఏఐటియూసీ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు. గురువారం మే డే సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మే డే వేడుకల్లో ఆయన పాల్గొని అరుణ పతాకాన్ని ఎగురవేసి అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో క్యాపిటలిజానికి వ్యతిరేకంగా సోషలిజంకై పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందుకు మే 20న దేశ వ్యాప్త ఉద్యోగ కార్మిక సమ్మెకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలన్నారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి 11ఏళ్లుగా 22కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసిందని ఆయన అన్నారు. ధరలు అమాంతం పెరిగి రూపాయలు విలువ ఈ దశలో సామాన్య మధ్య తరగతి కార్మికుడి జీవనం అస్తవ్యస్తమైందన్నారు. సివిల్ సప్లై గోడౌన్ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు శ్రీరాములు అరుణ పతాకాన్ని ఎగురవేశారు. పుట్టపర్తి సర్కిల్లో ఏఐటియూసీ సీనియర్ నాయకులు శివారెడ్డి, పవర్‌హౌస్ రోడ్డు నందలి విద్యుత్ కార్యాలయం ఎదుట కార్యదర్శి ఆదినారాయణ రెడ్డి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వై.హరి, మోరీల ఎదుట శివ, పొట్టి శ్రీరాముల విగ్రహం వద్ద గల ఆటో స్టాండ్ నందు దేవరశెట్టి నరసింహా, చెన్నకేశవ స్వామి గుడి స్టాండ్ వద్ద ఎల్లయ్య, పాత బస్టాండ్ నందు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు యేసోబు ఆధ్వర్యంలో మే డే పతాకాలను ఆవిష్కరించారు.

కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర-కొండాపురం: కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్లకు వారి శ్రమను ద్వారా వ్యక్తం చేస్తూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నాయని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వెంకటరమణ పేర్కొన్నారు. 139వ కార్మిక దినోత్సవం సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున మే డే వేడుకలు ఘణంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కొండాపురం పట్టణం నందు ర్యాలీ చేపట్టడం అనంతరం పతాకావిష్కరణ మరియు కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886వ సంవత్సరం మే 1వ తేదిన అమెరికా దేశం చికాగో రాష్ట్రంలో పాలకుల దమన కాండలో కార్మికవర్గం రక్తం చిందించి ఉరి కొయ్యలను సైతం లెక్క చేయకుండా పోరాడి పనిని మరియు కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగింది. కార్మిక వర్గాల కోసం దశాబ్దాల వారిగా సాధించుకున్న 44లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం 4కోడ్‌లుగా అమలు చేస్తూ 12గంటల పని విధానాన్ని అమలు చేస్తూ వారి శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రుణాలు ఇవ్వడం వారు రుణాలు చెల్లించకపోవడంతో వారి రుణాలను మాఫీలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, గండికోట ప్రాజెక్ట్ నిర్వాసితుల ముంపు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ మండల అధ్యక్షులు సుబ్బారావు, నాగ సుబ్బరాయుడు, వెంకటేష్, సుదర్శన్ రెడ్డి, తారాదేవి, వరలక్ష్మి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

హమాలీ వర్కర్స్, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో 139వ మేడే దినోత్సవ వేడుకలు
- సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడప రూరల్: ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో 139 వ "మేడే" దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హమాలీ వర్కర్స్ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి. డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో కడప నగరంలో 15 సెంటర్లలో 139వ మేడే దినోత్సవం ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. నయా ఉదారవాద ఆర్థిక విధానాలను త్రిప్పికొట్టండి. సామ్రాజ్యవాద శక్తుల, కార్పొరేటు శక్తుల అనుకూల విధానాలను వ్యతిరేకించండి. కార్మిక చట్టాలను కాలరాస్తే ఖబర్దార్ అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి. ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో నగరంలోని 15సెంటర్లలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణలు కేకు కట్టింగులు అన్నదాన కార్యక్రమాలు మిఠాయిలు కార్మికులకు పంచి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి, మాట్లాడుతూ. 'మేడే' ప్రపంచ కార్మికలోకానికి ఉత్తేజాన్నిచ్చిన స్ఫూర్తిదాయకమైన రోజు. ఈ నేపథ్యంలో కడప నగరంలో ఏఐటీయూసీ నగర సమితి ఆధ్వర్యంలో 139 వ మేడే దినోత్సవాలను కడప నగరంలో ఎక్కడికక్కడ ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించి, కేక్ కటింగ్‌లు, అన్నదాన కార్యక్రమాలు మిఠాయిలు పంచి, సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి వేణుగోపాల్, సిపిఐ కడప నగర కార్యదర్శి ఎన్ వెంకటశివ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం, ఏఐటయూసీ కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరెడ్డి, సిడబ్ల్యూసి హమాలీ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం అధ్యక్షులు సి సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి, నగర అధ్యక్షులు పిచ్చినేని సుబ్బరాయుడు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, ఏఐటీయూసీ కడప నగర ఆఫీస్ బేరర్స్ పుల్లయ్య,

శంకర్ నాయక్, నరసింహ, నారాయణ, శాంతమ్మ, నాగిరెడ్డి, హుస్సేన్, రెడ్డయ్య, శివరాం, భాస్కర్ రెడ్డి, హనుమంతు, రమణ, రవి, మహమ్మద్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కడప నగర నాయకులు నర్సింహులు, తారకరామారావు, ఈశ్వరయ్య, జనార్దన్, రాజశేఖర్, వెంకటాద్రి, జాను, మహేంద్ర, పాల్గొన్నారు.

శ్రమ దోపిడీకి పాల్పడుతున్న పాలక వర్గాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పి.చంద్రశేఖర్

విశాలాంధ్ర-కడప రూరల్: కార్మిక వర్గ శ్రమదోపిడితో సంపన్న వర్గాలకు మేలు చేస్తున్న పాలక ప్రభుత్వాలపై పోరాటానికి సిద్ధం కావాలని కార్మిక చట్టాలను కుదిస్తూ హక్కులను కాల రాస్తే చికాగో ఉద్యమ స్ఫూర్తితో చెలరేగుతామని ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యదర్శి పి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం కమలాపురం స్థానిక అడ్డరోడ్డు వద్ద గల అంబేద్కర్ సర్కిల్లో మేడే సందర్భంగా ఏఐటీయూసీ జండా ఆవిష్కరణలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాటాడుతూ మేడే అంటే కార్మికుల బలమైన చరిత్రకు, వారు సాగించిన పోరాటాలకు, సాధించిన విజయాలకు గుర్తుగా పాటించే ఓ జ్ఞాపకదినం. 1886లో అమెరికాలో జరిగిన హెయ్‌మార్కెట్ పోరాటం నుంచి మొదలైన ఈ ప్రయాణం, ప్రపంచం నలుమూలల కార్మికుల ఐక్యతను, వారి హక్కుల కోసం సాగించిన ఉద్యమాలను ప్రతిబింబిస్తుంది. ఈ రోజు మనం నిలబడి ఉన్న పునాది, గతంలో కార్మికుల పోరాటాల వల్లనే ఏర్పడింది. 8 గంటల పని వేళలు, కనీస వేతనం, భద్రత, సెలవులు, సంక్షేమయు దానధర్మాల ద్వారా వచ్చినవి కావు కార్మికుల స్వేదం, రక్తం,త్యాగాల ద్వారా సాధించబడ్డాయి. కానీ, ఈ రోజు మళ్లీ ఆ హక్కులు గాలికి వెల్లిపోతున్నాయి. అందుకే మేడే అవసరం. ప్రతి తరం మళ్లీ మేలుకోవాల్సిన అవసరం ఉంది. కార్మిక చట్టాలలో సమూల మార్పులుచేస్తూ 44 కార్మిక చట్టాలను కలిపి కేవలం 4 కోడ్‌లుగా మార్చారు. ఇది కార్మిక హక్కుల తొలగింపుకు వేసిన న్యాయరూపి ప్యాకేజీ. వేతన భద్రత, ఉద్యోగ భద్రత, యూనియన్ హక్కు ఇవన్నీ ప్రమాదంలో ఉన్నాయన్నారు. కనీస వేతనాలు చాలా చోట్ల ఇంకా అమలుకావడం లేదు. ప్రభుత్వం కార్మికులను వినడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రైవేటీకరణకు తీవ్రంగా వ్యతిరేకంగా పోరాడాలి. కార్మిక చట్టాల పరిరక్షణకు పోరాటాలు కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి జి నాగేశ్వరరావు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి అమ్ములు, ఏరియా నాయకులు అనిత, రాణి, వరలక్ష్మి, సారమ్మ, విజయ, ఏఐవైఎఫ్ నాయకులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

విశాలాంధ్ర-అట్లూరు: ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా లోని ఆత్మకూరు నియోజకవర్గానికి వచ్చేసిన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి,కడప జిల్లా నూతన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డిలు కలిసి డీసీసీబ్యాంక్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: సంపద సృష్టిలో భాగస్వామ్యం అయిన కార్మికులకు కార్పొరేట్ సంపద పునః పంపిణీ కార్మికులను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఎస్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి రమణారెడ్డిలు కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికులకు వివరించారు. గురువారం 139 మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలి.. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం.. కార్మికుల హక్కుల కాలరాసే 4 లేబర్ కోడ్స్ చట్టాలను వ్యతిరేకిస్తాం.. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలని కోరారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందూ, ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా కార్మికుల జరుపుకునే పండుగ మేడే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, చేతి వృత్తి సంఘం నాయకులు

కేశవ, సిపిఐ కార్యవర్గ సభ్యులు జాకోబ్, సునీల్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, అధ్యక్షులు పీరయ్య , మండల సహాయ కార్యదర్శి మహమ్మద్ రఫీ, శ్రీను, ఎస్ టి యు నాయకులు బాలరాజు, సుబ్రహ్మణ్యం, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఆటో యూనియన్ నరసింహులు, చంద్ర,, పిచ్చయ్య, మధ్యాహ్న భోజనం రేణుకమ్మ, పంచాయతీ వర్కర్లు నాగేష్, ఆందోని, బాలయ్య, గురయ్యా, మహిళా సంఘం విశ్వాసము, బాలమ్మ, భవన నిర్మాణం శ్రీనివాసులు, బాల గురయ్యా, సివిల్ సప్లై హమాలీస్, బజారు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభోత్సవంలో చమర్తి జగన్మోహన్ రాజు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ రాజం పేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగ న్మోహన్ రాజు గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాలల్లో ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. అంతేకాకుండా మహిళలు స్వయం శక్తితో ఎదుగుతూ, వాళ్లు ఎవరిపైన ఆధారపడకుండా ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు లక్ష్యం అని, అందుకే కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి 90 రోజులు శిక్షణ అందించి పూర్తి అవగానే సర్టిఫికెట్ అందజేస్తామనీ, తర్వాత కుట్టు మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న మహిళల కోసం ప్రభుత్వమే కుట్టు మిషన్ ఉచితంగా అందిస్తుందని, ప్రతి మహిళ గౌరవప్రదంగా ఆర్థికంగా ఎదగాలని ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా డ్వాక్రా సంఘాలకు బీసీ, ఎస్సీ, ఎస్టి, నిరుపేదలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కళ్ళే రెడ్డప్ప, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలేపాటి శివరామ నాయుడు, బెల్లాల రమణ, ఎల్‌వి రమణ, చంద్రమౌళి, మాజీ ఎంపిటిసి మోహన్‌బాబు నాయుడు, మాలేపాటి సురేష్ నాయుడు మస్తాన్ శెట్టి, సుబ్బరాము, ఓబులేసు, శివరాం, సురేష్, టిడిపి మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులు కాలరాసే కార్మిక చట్టాలను రద్దు చేయాలి

- కార్మిక హక్కుల కోసం పోరాడాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల:
-పోరాడి సాధించు కున్న హక్కులు, 44చట్టాలను కాలరాసేం దుకు కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ కొత్తగా 4 కార్మిక చట్టాలను తీసుకువచ్చింది. దీంతో కార్మికుల గుర్తింపు, హక్కులు, భద్రత, సంక్షేమం, ఎనిమిది గంటల పని విధానం కనుమరుగవుతున్న ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని ఇటువంటి కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామయ్య డిమాండ్ చేశారు. గురువారం ఎఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు ప్రదర్శన నిర్వహించి మార్కెట్ యార్డ్ లో ఏఐటీయూసీ నాయకులు ఎంవి సుబ్బారెడ్డి అధ్యక్షతన మేడే సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన బిరామయ్య మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదంతో పోరాడి

ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నామన్నారు. అయితే ఎనిమిది గంటల పని విధానం నేడు ఎక్కడ కనిపించలేదని పది నుండి 14 గంటలు పనిచేస్తూ శ్రమ దోపిడి చేస్తున్నారన్నారు. సిమెంటు పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు 13సంవత్సరాల క్రితం ఇచ్చిన జీవో నెంబర్ 11ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు. ఈ జీవో ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికుల సంక్షేమానికి బోర్డును ఏర్పాటు చేయాలని ప్రజల చెమట చుక్కలతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ వస్తున్నవన్నారు. ప్రైవేటీకరణ వ్యతిరేకంగా, కార్మిక హక్కుల కోసం మేడే

స్ఫూర్తితో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ భాష, జువారి యూనియన్ నాయకులు పివి రామయ్య, దాసరి రమణారెడ్డి, ఐసీఎల్ చిలంకూర్ నాయకులు ఎం శంకర్ వీఆర్ఏ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఎస్ రమేష్, గంగమ్మ, సరళ, సురేష్ శరత్, రాధాకృష్ణ,ఎర్రగుంట్ల ఐసిఎల్ నాయకులు ఎం.నారాయణరెడ్డి బిఎం షరీఫ్, దానం, బ్రహ్మం రెడ్డి, శివారెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి అందజేత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నియోజకవర్గం 5వ డివిజన్ అశోక్ నగర్ లబ్ధిదారు నేతగాని చంద్రమ్మకు రూ. 90863/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును గురువారం పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనందరం చూసమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు మెరుగైన వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి

సహాయ నిధి ద్వారా, బాధిత కుటుంబాలకు, నిరుపేద, అల్పదాయ కుటుంబాలకు చెక్కు అందజేసి ఆపదలో అండగా నిలుస్తున్నారు. అర్హులైన మధ్యతరగతి, పేద కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అప్లై చేసుకో గలరని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోనం శిలాస్ 183బూత్ ఇంచార్జి బోనంఅబ్రహం పాల్గొన్నారు.